శంభో మహాదేవ

ఆదాయం : 08

వ్యయం: 08

# రాశిఫలాలు

గౌరవం: 03

అ గౌరవం: 05

## శ్రీ నందననామ సంవత్సర 2012 - 2013 సంవత్సర రాశి ఫలాలు

**కుంభరాశి -** కుంభరాశి వారికి ఈ సంవత్సరము బాగుంది. సంవత్సర ప్రథమార్థం కన్నా ద్వితీయార్థం మరింత బాగుంది. కుటుంబ పరంగా పురోగతి బాగుంటుంది. ఆర్థికపరమైన విషయాలు విద్యాసంబంధమైన విషయాలు స్థిరాస్తులు ఏర్పరచుకోవడం వంటి అంశాలు పురోగతిలో ఉంటాయి. దీర్ఘకాలికంగా సమస్యలు పరిష్కరించబడతాయి. శ్రమకు తగిన దైవానుగ్రహం లభిస్తుంది. గురుడు తృతీయ చతుర్ధ స్థాన సంచారం, రాహువు దశమ స్థాన భాగ్యస్థాన సంచారం, కేతువు చతుర్ధ, తృతీయ స్థాన సంచారము, శని భాగ్యస్థాన సంచారం.గురు,శుక్రమౌఢ్యములు, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. ముఖ్యమైన విషయాలు ఎన్నో ఈ సంవత్సరము పరిష్కారం అవుతాయి. విదేశాలలో ఉన్న వారికి గ్రీన్‌కార్డు లభిస్తుంది. విద్యాసంబంధమైన విషయాలు అన్నిరంగాలకు సంబంధించి బాగున్నాయి. పి హెచ్.డి. చేస్తారు. (ఉత్సాహవంతులు) విదేశాలకు వెళ్ళి చదువుకొనడానికి అవకాశాలు కలిసి వస్తాయి. స్థిరాస్తులు వృద్ధి చెందుతాయి. వృత్తి, ఉద్యోగాలపరంగా మీ వ్యూహాలు సరి అయిన ఫలితాలు ఇస్తాయి. నూతన భాగస్వాములతో చేసే నూతన వ్యాపారాలు బాగుంటాయి. ప్రభుత్వపరంగా కొన్ని మంచి ఆర్డర్స్ పొందగలుగుతారు. కాంట్రాక్టులు, సబ్‌కాంట్రాక్టులు, లీజులు అనుకూలిస్తాయి. వ్యాపారంలో నూతన బ్రాంచీలు నెలకొల్పుతారు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలకు మంచి పేరుప్రఖ్యాతలు లభిస్తాయి. మీరు చదివిన చదువుకు తగిన ఉద్యోగం లభిస్తుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. జీవితాశయం సాధించాలన్న దిశగా అడుగులు ముందుకు వేస్తారు. చీకటిని చీల్చి రవికిరణం ప్రకాశించునట్లుగా ఎంతో శ్రమించగా వచ్చిన ఫలితాలు ఆనందంలో మిమ్మల్ని మైమరపిస్తాయి మాయో! మర్మమోగానీ కొందరి జీవితం వడ్డించిన విస్తరి కష్టపడకుండానే ఫలితాలు చేతికందివస్తాయి. కాదుకాదు వారు ఇతరుల కష్టాన్ని, వాటి తాలుకు ఫలితాలను నక్కతెలివితో తమకు అనుకూలంగా మలచుకుంటారు. ఆశించిన లాభాలు, ఫలితాలు, మీ చేతికి అందుతున్న వేళ ఇటువంటి వారే మీకు సన్నిహితంగా మెలుగుతారు జాగ్రత్త వహించండి. నరదృష్టి బంధుఘోష అధికంగా ఉంది. సాంకేతిక విద్యలో అత్యున్నత స్థానం అధిరోహిస్తారు. ఉద్యోగపరంగా గొప్ప అవకాశం కలిసి వస్తుంది. చిన్నచిన్న వ్యాపారాలు చేసే వారికి, డాక్టర్స్‌కి, లాయర్స్‌కి, చార్టెడ్ అకౌంట్స్ చేసే వారికి, ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, లోహపు వ్యాపారస్తులకు, మందుల వ్యాపారస్తులకు కాలం అనుకూలంగా ఉంది. వ్యాపారంలో రొటేషన్ బాగుంటుంది. లాభాలు బాగుంటాయి. సినిమా, టి.వి రంగంలోని వారికి, ట్రావెల్స్ నడిపే వారికి ఆటోమోబైల్స్ వ్యాపారం చేసే వారికి అనుకూలంగా ఉంది. అపార్ట్‌మెంట్ కొనుగోలు చేసే విషయంలో జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోండి. చెప్పుడు మాటలు విని నిర్ణయాలు తీసుకోకుండా వాస్తవాలను ప్రత్యక్షంగా గ్రహించి నిర్ణయాలు తీసుకోండి. బంగారం, వెండి వంటి విలువైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. వాయిదా పద్ధతులతో అవసరంలేకపోయినా కొన్ని కొనుగోలు చేస్తారు. మొండిబకాయిలు ప్రభుత్వపరంగా రావాల్సిన బిల్స్ చేతికి అందుతాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. పన్నులు వసూలు చేసే అధికారుల

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

నుండి ఇబ్బంది రావచ్చు జాగ్రత్త వహించండి. ఇన్‌కంటాక్స్, రీటన్స్ దాఖలు చేసే విషయంలో జాగ్రత్త వహించండి. ఇతరులు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవడం జరుగుతుంది. ఇది సమస్యగా మారుతుంది. డబ్బులు వసూలు చేసుకోలేరు. వాళ్ళ మీద చర్య తీసుకోలేరు. కొందరి విషయంలో విడాకులు అనివార్యం అవుతాయి. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అగ్రిమెంట్స్ పూర్తి అవుతాయి. నూతన లైసెన్సులు లభిస్తాయి. పిఎఫ్‌లు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల వల్ల లబ్ది పొందుతారు. రహస్యంగా బ్యాంక్ అకౌంట్స్ ప్రారంభిస్తారు. విద్యాసంబంధమైన లోన్స్, నిర్మాణ సంబంధమైన లోన్స్ లభిస్తాయి. పశువుల పెంపకం, పౌల్ట్రీ వ్యాపారులకు అనుకూలంగా ఉంది. ఫంక్షన్‌హాల్స్ నిర్వాహకులకు అనుకూలంగా ఉంది. పాల ఉత్పత్తులకు సంబంధించి లాభాలు అంతంతమాత్రంగా ఉన్నాయి. ఇంటర్‌నెట్  సెంటర్ వైద్యపరికరాలు అమ్మే వ్యాపారులకు అనుకూలంగా ఉన్నాయి. రాజకీయ పైరవీలు లాభిస్తాయి.  అధిక శ్రమ చేస్తారు. అయితే మీరు ఊహించిన పరిణామాలు ఏర్పడడం వల్ల ప్రత్యర్థుల వ్యూహాల వల్ల కొన్ని విషయాలలో అంతగా లాభాలు రావు. అయినప్పటికీ మరోరూపంలో ధనం వస్తుంది. ఆ లోటును పూడుస్తుంది. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలలో అవకతవకలు చోటు చేసుకుంటాయి. మీ స్నేహితుల సహకారంతో వాటిని ఓ గాడిలో పెట్టగలుగుతారు.  సామాజిక సేవా కార్యక్రమాలలో అనాధాశ్రమాలకు సంబంధించిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.  సేవ చేస్తారు. కార్యాలయంలో టీం స్పిరిట్‌తో పనిచేసి మంచి ఫలితాలు సాధించి ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు. పోస్ట్‌పోన్ చెక్కులు వివాదాస్పదం కాకుండా జాగ్రత్త వహించండి. ఫైనాన్స్ స్కీంలకు, లక్కీడ్రాలకు మొదలగు వాటికి దూరంగా ఉండండి. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. నూతన వాహనం  కొనుగోలు చేస్తారు. లాభం చేకూర్చే ప్రయాణాలు చేస్తారు. విద్యార్థినీ, విద్యార్థులకు స్వల్పకాలం చదువులో ఏకాగ్రత లోపించడం జరుగుతుంది.  మేధాదక్షిణామూర్తి రూపు మెడలో ధరించాలి. నూతన భాషలను అభ్యసించడానికి, ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు ప్రాముఖ్యతనిస్తారు. ఆహార నియమాలు పాటించాలని నిర్ణయించుకుంటారు. సంప్రదాయ వంటకాలు మంచివని గ్రహించండి. ఫాస్ట్‌ఫుడ్స్‌కు దూరంగా ఉండండి. కీళ్ళ నొప్పులు, ఇ.యన్.టి సమస్యలు ఇబ్బంది పెడతాయి. మీ శరీర తత్వానికి ఆయుర్వేద వైద్యం ఉపయోగపడుతుంది. యోగాసనాలు, మెడిటేషన్ వల్ల లబ్ది పొందుతారు. తెలిసి తెలియని వైద్యాలు చేయించుకోవద్దు. ఇందువల్ల తప్పని సరిగా ఇబ్బందులు ఎదురవుతాయి. సంతానం లేని వారు **సంతాన పాశుపత హోమం** చేయించండి. తప్పక సంతానం కలుగుతునిది. పుస్తక పఠనం, గ్రంథరచన పట్ల శ్రద్ధ పెడతారు. పట్టుదలతో  కృషి చేస్తారు. దీని వెనుక ఆంతర్యంలో ప్రతీకారం, పగపొంచి ఉంటాయి. సందర్భోచిత నిర్ణయాలు తీసుకొని మీ పెద్దరికాన్ని కాపాడుకుంటారు. సహోదర, సహోదరీ వర్గంతో సంబంధ బాంధవ్యాలు బాగుంటాయి. వాళ్ళకి అవసరమైనప్పుడల్లా ఆదుకుంటారు. తల్లిదండ్రుల పట్ల మీ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తారు.  కోర్టుపరమైన వ్యవహారాల గురించి విస్తృతమైన చర్చలు కొనసాగిస్తారు. కోర్టు తీర్పులు రాకుండానే కోర్టు బయట మధ్యవర్తి రాజీయత్నాలు చేస్తారు. శాంతి, సహనం ఓర్పు వహించి చర్చలను ఫలవంతం చేసుకుంటారు. మీ ప్రయోజనాలను పరీక్షించుకుంటారు. మీ భాగస్వాముల వద్ద స్నేహితుల వద్ద మీ విశ్వాసాన్ని నిరూపించుకోవలసి రావడం ఇబ్బందికరంగా మారుతుంది. మీరు అందరిలోను ప్రత్యేకతను కలిగి ఉండటం కొందరి అసూయకు కారణం అవుతుంది. మొండికి పడిన పనులు ఆయాచితంగా సానుకూల పడతాయి.  సెంటిమెంట్ వస్తువులు పోగొట్టుకొని కొంతకాలం బాధపడతారు. వర్గ వైషమ్యాలు మీమీద వ్యతిరేక ప్రభావం చూపిస్తాయి. ముక్కుమీద కోపాన్ని అదుపులో పెట్టుకుంటారు. సన్నిహిత సహచరులలో కొంతమందికి ఉద్యోగాలు

Copyright © 2012 mulugu.com All Rights Reserved

ఇప్పించి పరోపకారం చేస్తారు. డాంభికంగా వ్యవహరిస్తూ..... గొప్పలు చెప్పుకునే వారిని దూరంగా ఉంచుతారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. మొక్కుబడులు తీర్చుకుంటారు. వినోద కార్యక్రమాల కోసం కొన్ని వృథా ఖర్చులు చేస్తారు. అయితే ఇది కూడా జీవనక్రమంలో భాగమేనని సరిపెట్టుకుంటారు. బద్ధకం అతి నిద్ర, నీరసం, అలసట, మతిమరుపు కొద్దికాలం ఇబ్బంది పెడతాయి. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోని వారికి పరిష్కారం కాని సమస్యలు పరిష్కారం అవుతాయి. ముఖ్యమైన నేరస్తులను పట్టుకోగలుగుతారు. ప్రేమ వివాహాలకు సంబంధించిన విషయాలలో ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. అయితే చివరికి ఆదరణకు బదులుగా నిరాదరణ మిగులుతుంది. అందరిని కాదని ప్రేమ వివాహం చేసుకున్నందుకు విచారిస్తారు. వివాహానంతరం పరిస్థితులు చాలా ఇబ్బందికరంగా మారతాయి. పరపతి కలిగిన వారితో పరిచయాలు బలపడతాయి. పాత స్నేహాలు కొత్త స్నేహాలతో ముడిపడి ఉంటాయి. స్నేహాలకు అతీతంగా ఉపకరించే స్నేహాలనే అందుకుంటారు. ఇతరులను ఆదర్శంగా తీసుకొని వినూత్న ప్రయోగాలు చేసి నామమాత్రపు ప్రయోజనాలు పొందుతారు. అపరిమితమైన విజ్ఞానాన్ని చేజిక్కించుకుంటారు. పరువునష్టానికి సంబంధించిన దావాలు కోర్టులో వేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. చిన్న విషయాలకు కూడా ఎక్కువగా ప్రతిస్పందించడం మంచిది కాదని గ్రహించండి. మీ ప్రతిస్పందన శత్రువులకు బలం చేకూరుస్తుంది. కేశ సంరక్షణకై మీరు తీసుకునే ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి. దురాశకు పోయి నష్టపోయిన మీ ఆత్మీయులను సన్నిహిత వర్గాన్ని మందలిస్తారు. గతంలో మీకు సహాయం చేసాం అని చెప్పి భూతద్దంలో చూపి చిన్నపాటి విషయాలు మీ దగ్గర పని చేయవు. స్వార్థపరులు సంకుచిత వైఖరి స్పష్టంగా మీకు అర్థం అవుతుంది. ముందుగా ఏ విషయంలో మీ అభిప్రాయాలు తెలియజేయవద్దు. ఎదుటి వాళ్ళ వ్యూహం గ్రహించి ఎత్తులకు పైఎత్తులు వేస్తారు. మీ ప్రతిష్ఠను కాపాడుకుంటారు. ఉద్యోగంలో స్థాన చలనం తప్పక పోవచ్చు. అయినప్పటికీ మీ ఉనికిని కాపాడుకోగలుగు తారు. కుటుంబంలో, బంధువులలో ఏకాభిప్రాయం సాధించుకొన్న జటిల సమస్యలను పరిష్కరిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల సారాంశం తెలుసుకుంటారు. క్రమశిక్షణ లేక ధిక్కారంతో అనవసరపు ఖర్చులు చేసే మీ వాళ్ళను అదుపులో పెట్టడంలో మీరు విఫలం అవుతారు. మంచిచెప్పి సన్మార్గాలు బోధించి ఆత్మీయకుటుంబ వర్గంతో సహా చాలా మందికి విరోధం అవుతారు. మీ పురోగతిని చూసి సహించలేని వారిలో మీ ఆత్మీయవర్గం, బంధువర్గం స్నేహితులు కూడా ఉంటారు. ఇది మీకు ఎంతగానో ఆశ్చర్యం కలిగించే అంశంగా మారుతుంది. కొన్ని దీర్ఘకాలిక కాంట్రాక్టుల వల్ల విముఖత ఏర్పడుతుంది. వివాదాస్పదమైన సంపాదన ఇతరులకు భాగాలు ప్రతిరోజు మానసిక ఉద్వేగం మిగిలేది కొద్దిమొత్తం ఈ తరహా వ్యవహారాలు మీకు విసుగు కలిగిస్తాయి. ఇలాంటి పనులకు స్వస్తి చెబుతారు. ప్రయోజనాలు వదులుకుంటారు. స్త్రీలతో విరోధం స్త్రీల సహాయ నిరాకరణ వాళ్ళతో అభిప్రాయభేదాలు ఏర్పడి కొన్ని మంచి కార్యక్రమాలు అనుకున్న సమయానికి పూర్తి చేయలేరు. మీ ఐకమత్య సిద్ధాంతం వల్ల మీరు ఒంటరి వాళ్ళు అవుతారు. కట్టడాలు, నిర్మాణాలు అనుకూలిస్తాయి. అందులో పురోగతి బాగుంటుంది. కొన్ని ప్రయోజనాలు వదులుకొని మీ పెద్దరికాన్ని మర్యాదను నిలుపుకుంటారు. కీళ్ళు పాదాలకు సంబంధించిన ఇబ్బందులు సంభవిస్తాయి. ఉచ్ఛస్థితిలో ఉన్న శనిగ్రహం కారణంగా జనాకర్షణ పెరుగుతుంది. వృత్తి–ఉద్యోగాలలో ఆటంకాలు అధిగమించడం జరుగుతుంది. మీకు ఇబ్బంది కలిగించే ఉత్తుర్వులు మీ ప్రమేయం లేకుండానే రద్దు అవుతాయి. దైవానుగ్రహం ఉంది. అని నిరూపించేవిధంగా కొన్ని సంఘటనలు జరుగుతాయి. రాజకీయరంగంలో ఉన్నవారికి అనుకూల ఫలితాలు ఉన్నాయి. తొందరపడి అడ్వాన్సులు ఇవ్వొద్దు. అన్నీ

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

సరిచూసుకుని నిపుణుల సలహాలు తీసుకున్న తర్వాత అడ్వాన్స్ ఇవ్వండి. ప్రత్యామ్నాయం లేదు గనుక చాలా మందికి మీరే దిక్కు అవుతారు. పని చేసే సామర్థ్యం, నేర్పరితనం ఇవే మిమ్మల్ని నిలబెడతాయి. పాత విషయాలు వివాదాలు తిరిగి పైకి వస్తాయి. మీకులేని ఉద్దేశ్యాలు ఆపాదించబడతాయి. మీరు ద్వేషించిన వ్యక్తులే ఇప్పుడు మీకు ఆత్మీయులని ఆరోపణ వస్తుంది. మీ వాళ్ళ ప్రతిభ విదేశాలలో రాణిస్తుంది. మీ ఆత్మీయులకు ప్రభుత్వపరమైన స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వపరమైన స్కీం ద్వారా లబ్ది చేకూరుతుంది. ప్రేమ వివాహాలకు సంబంధించిన విషయాలలో మీ అంచనాలు తలక్రిందులు అవుతాయి. అందరికి ధైర్యం చెప్పి అయిన వాళ్ళ విషయంలో అతి జోక్యం తీసుకుని స్వతంత్ర్యంచి నిర్ణయాలు తీసుకొని కృషి చేసి అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. వ్యాపార విస్తరణకు, ఫ్యాక్టరీకట్టడానికి సంబంధించి అవసరమైన ప్రభుత్వ అనుమతులు ఆలస్యం అవుతాయి. సాంకేతిక నిపుణులతో సన్నిహిత్యం ఏర్పడడం వలన మీకు అనుభవం లేని వ్యాపారాలలో కూడా అడుగు పెడతారు. ఖనిజ లోహపు సంబంధమైన వ్యాపారాలు కలిసి వస్తాయి. గ్రానైట్స్‌కు సంబంధించిన వ్యాపార వ్యవహారాలు కూడా బాగుంటాయి. ప్రత్యర్థి వర్గం బలహీనతలను సందర్భానుసారంగా ఉపయోగించు కుంటారు. ప్రింటింగ్, ఎడ్వర్‌టైజ్‌మెంట్ రంగంలోని వారికి అనుకూలంగా ఉంది. దురలవాట్లు ఉన్నవారికి ముఖ్యమైన పనులు అప్పజెప్పి ఇబ్బందులు పడతారు. కులమత వర్గ విచక్షణ లేకుండా పని చేసుకునే వ్యక్తిగా, ఏ వర్గానికి చెందని వ్యక్తిగా మీపై అభిప్రాయం ఉంటుంది. అనుకూల కార్యక్రమాలు సాధించాలని ఈ సంవత్సరము అత్యంత అభివృద్ధి సాధించాలని కష్టపడతారు. ఆత్మీయవర్గంలోని ముఖ్యమైన వ్యక్తి దూరం కావడం మనోవేదనకు కారణం అవుతుంది. రవిగ్రహణం, చంద్రగ్రహణం, ఏర్పడినప్పుడు గ్రహణ శాంతి శివాలయంలో సర్పసూక్త సహిత మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించండి. గురుమౌఢ్యమి,శుక్రమౌఢ్యమి సంభవించినప్పుడు జాగ్రత్త వహించండి. నిత్యం నాగసింధూరం ధరించండి. శక్తికంకణం చేతికి ధరించండి. అన్నివిధాలా మంచి జరుగుతుంది.

**కుంభరాశి స్త్రీలకు ప్రత్యేకం -** కుంభరాశి జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము బాగుంది. విద్యా, సాంస్కృతిక, సాహిత్య రంగాలలో రాణిస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. మహోన్నతమైన ఆశయాల సాధన దిశగా పయనిస్తారు. దూర ప్రాంత విద్యా విషయాలు ఫలిస్తాయి. చదువుకు సంబంధించిన బ్యాంక్ ఋణాలు లభిస్తాయి. పెద్దల మీద గౌరవంతో కొన్ని నిర్ణయాలు వెనక్కి తీసుకుంటారు. సంసారం గుట్టుగా రాణిస్తారు. బంధువులతో భేదాభిప్రాయాలు ఉన్న ఇబ్బందులు రాకుండా జాగ్రత్త పడతారు. ఆర్థిక వ్యవహారాలు ఓ దరికి వస్తాయి. పొదుపు పథకాలు అమలు పరుస్తారు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపార వ్యవహారాలు లాభసాటిగా ఉంటాయి. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. గతంలో కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. మెరిట్ మార్కులు సాధిస్తారు. ప్రేమ, పెళ్ళి, వ్యవహారాలు వివాదాస్పదం అవుతుంది. ప్రేమ వివాహాలు ముడిపడవు. అసూయాగ్రస్తులైన తోటి స్త్రీల వల్ల ఇబ్బంది పడతారు. అత్యుత్తమ సాంకేతిక విద్యను అభ్యసిస్తారు. టివి. సినిమారంగంలో ఉన్న వారికి కాలం అనుకూలంగా ఉంది. పోలీస్ ఉద్యోగాలకు సెలెక్ట్ అవుతారు. తాత్కాలిక ఉద్యోగము చేసుకునే వారికి ఉన్నవారికి ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. ఎవరిని నమ్మాలో! ఎవరిని నమ్మకూడదో! అర్థం కాని పరిస్థితి ఏర్పడుతుంది. సంతానాన్ని ఓ గాడిలో పెట్టగలుగుతారు. జీవితభాగస్వామితో విభేదాలు వచ్చే అవకాశం ఉంది. ఎవరితో ఎన్నాళ్ళు కలిసి ఉంటామో! చెప్పలేని పరిస్థితి ఏర్పడుతుంది. కొందరి విషయంలో జీవితభాగస్వామి దురభ్యాసాలు ఆందోళనకు

Copyright © 2012 mulugu.com All Rights Reserved

కారణం అవుతాయి. సొంత ఇంటి కల నిజమవుతుంది. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సామాజిక సేవా కార్యక్రమాలలో మీరు చేస్తున్న సేవకు విమర్శలు ఎదురవుతాయి. దాంతో ఆకార్యక్రమాలను విరమించుకుంటారు. ఆర్థికంగా పరిపుష్టి సాధించి నిలకడగా ఉంటారు. మనస్సు దౌర్భల్యమైనదని గ్రహించి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. కాని అవి ఆచరణలో సాధ్యం కావు. ఉద్యోగపరంగా మార్పులు సంభవిస్తాయి. అవి మీ మంచికే దారి తీస్తాయి. విశేషమైన పట్టుదల ఆరోగ్యం ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న మీ ఆశయానికి మెట్లు అవుతాయి. మీకు జరిగిన అన్యాయానికి గాను భయపడకుండా సమాజ పోకడను లక్ష్యం చేయకుండా న్యాయస్థానాలకు వెళతారు. తగిన న్యాయం పొందుతారు. కొంతకాలం పిల్లల జీతాలే అధారంగా సంసారాన్ని నెట్టుకొస్తారు. జీవితభాగస్వామికి తెలియకుండా మీరు సమాలోచన చేసిన కార్యక్రమాలు వ్యతిరేక ఫలితాన్ని ఇస్తాయి. సంతానాన్ని గుప్పిట్లో ఉంచుకొని భర్తపై మీరు చేసే తిరుగుబాటు వ్యతిరేక ఫలితాన్ని ఇస్తుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తారు. మీరు చేసే దానాలే మిమ్మల్ని రక్షిస్తాయని భావిస్తారు. వాస్తవరూపంలో అది జరుగుతుంది. జీవిత భాగస్వామి పరస్త్రీలతో సంబంధం కలిగి వున్నాడన్న వార్తలు మీ మనోవేదనకు కారణం అవుతాయి. కానీ! వాస్తవ, అవాస్తవాలు తెలుసుకోకుండా నిర్ణయాలు తీసుకోవద్దు. నష్టపోతారు.వ్యాపార పరంగా నూతన ఆలోచనలు కలిసి వస్తాయి కొన్ని సందర్భాలలో సామాజిక పరిస్థితుల కారణం చేత పెట్టుబడికి ధనంలోటు అవుతుంది. మీ గుడ్‌విల్ ఫణంగా పెట్టి వ్యాపారం కొనసాగిస్తారు. ప్రతిరోజు సర్వరక్షాచూర్ణనితో స్నానమాచరించండి నవగ్రహ అనుగ్రహం పొందండి. స్టేషనరీ, అలంకార సామాగ్రి విక్రయం చేసే వారికి లాభసాటిగా ఉంటుంది. చిన్నచిన్న వ్యాపారాలు చేసే వారికి కూడా బాగుంది. అనారోగ్యకరమైన పోటీ వాతావరణంలో కష్టపడి అనుకూల ఫలితాలు సాధిస్తారు. సంతాన విద్యావిషయమై క్రమశిక్షణ, జాగ్రత్తలు ఎక్కువగా తీసుకుంటారు. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవి పూజ చేయండి, ఇంద్రాణీరూపు మెడలో ధరించండి. అన్ని విధాలా బాగుంటుంది.

MULUGU.COM


# www.mulugu.com

H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
Ph: 9014126121, 040-65891748


Copyright © 2012 mulugu.com All Rights Reserved